# Eenadu

## ఐఏఎస్, ఐపీఎస్ ఖాళీలు భర్తీ చేయాలి: ఆర్.కృష్ణయ్య

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 1470 ఐఏఎస్, 906 ఐపీఎస్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రధాని నరేంద్ర మోదీకి ఆదివారం లేఖ రాశారు. పరిపాలనకు కీలకమైన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కొరత ఉండడంవల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, బిహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఒకే దఫా ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చొరవ చూపాలని ప్రధానిని కోరారు.